క్లుప్తంగా

కలెక్టర్‌కు 104 ఉద్యోగుల వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

మిర్యాలగూడ అర్బన్ : తమను డీఎంఈలో కలపాలని కోరుతూ ఆదివారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి 104 ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 104 ఉద్యోగులు మాట్లాడుతూ.. 104 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజూ రెండు గ్రామాలలను సందర్శించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ ప్రజలకు అందుబాటులో ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించకుంటే సీఐటీయూ, టీయూఎం, హెచ్ఈయూ యూనియన్ సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తం ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో 104 సిబ్బంది డి.సైదిరెడ్డి, ముస్తక్ అలీ, శోభారాణి, నాగమణి, రిజిత, వెంకట్ పాల్గొన్నారు.

అన్ని రకాల పింఛన్లు పెంచాలి

దేవరకొండ : రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల పింఛన్లు పెంచాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీరామదాసు వెంకటాచారి కోరారు. ఆదివారం పట్టణంలోని రహదారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాల మేరకు సామాజిక, వితంతు, వృద్ధాప్య పింఛన్లు వెంటనే పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగుల సత్తా చాటుతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుద్దేటి సైదులు, పచ్చిపాల కృష్ణయ్య, రవీందర్‌నాయక్, మేఘావత్ భాస్కర్, పార్వతి, కిషన్ లాల్, నేతాళ్ల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ధనుర్మాస వ్రత పూజలు



ధనుర్మాస వ్రత పూజల్లో పాల్గొన్న మహిళలు

హాలియా : పట్టణంలోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస వ్రత పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గోవర్ధన రాఘవాచార్యులు పర్యవేక్షణలో అష్టాక్షరి సహిత సుదర్శన నారసింహ హోమం, లోక కళ్యాణార్థం జనవరి 11వరకు మూల మంత్ర హోమం, భగవతారాధన, తీర్థ ప్రసాద గోష్ఠి, నిత్య పూర్ణాహుతి తదితర పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పీత వెంకటేశ్వరరాజు, పోలా శ్రీధర్, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, శోభారాణి, రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



కొనుగోలు వివరాలు తనిఖీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచన చేశారు.

యాదవ సంఘం మండల కమిటీల ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

చందంపేట : చందంపేట, నేరెడుగొమ్ము మండలాల యాదవ సంఘం నూతన కమిటీని దేవరకొండలో నిర్వహించిన సమావేశంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చందంపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా శవ్వ నారాయణ, నేరెడుగొమ్ము మండల అధ్యక్షుడిగా గడ్డం వెంకటయ్యలు ఎన్నికయ్యారు. చందంపేట, నేరెడుగొమ్ము మండలాల కార్యదర్శులుగా ఎల్లయ్య, మెరుగు వెంకటయ్య, చందంపేట ఉపాధ్యక్షుడిగా జబ్బు తిరుపతయ్యతో పాటు మరికొంత మందిని ఎన్నుకున్నారు. వీరిని పలువురు నాయకులు అభినందించారు.

వీధి కుక్కల బెడద తప్పేదెన్నడో!

- జాడలేని కుక్కల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు
- వీధుల్లోకి వెళ్లాలంటే జంకుతునన జనం
- ఒక్క రోజే 10మందికిపైగా కుక్క కాటు



మిర్యాలగూడలోని పలు వీధుల్లో కుక్కల సంచారం

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని వీధుల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. . పిల్లలు పెద్దలు, బయటకు వెళ్లాలంటే భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులు సాయంత్రం వేళ పాఠశాల వదిలిపెట్టగానే ఇంటికి వస్తున్న సమయంలో వెంబడిస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. కుక్కల సమస్య నివారణపై ప్రత్యేక దృష్టిని సారించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినప్పటికీ మున్సిపల్ అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదు. ఒక్క శనివారం రాత్రి సంతోష్‌నగర్‌కు చెందిన అంగన్‌వాడీ ఆయా మంగ, కృష్ణారెడ్డిలతో పాటు మరో ముగ్గురికి, బంగారుగడ్డకు చెందిన వెంకటేశ్వర్లు, రామయ్య, ఖరీం, లక్ష్మమ్మలతో పాటు బాపూజీనగర్, శాంతినగర్, సీతారాంపురం, ప్రకాశ్‌నగర్, తాళ్లగడ్డ తదిర ప్రాంతాలకు చెందిన వారు కుక్క కాటుకు గురయ్యారు.

వినతులు ఇచ్చినా..

మున్సిపాలిటీలో 48 వార్డులుండగా సుమారు లక్ష 33 వేల మందికి పై చిలుకుగా జనాభా ఉంది. అయితే పట్టణంలోని 48 వార్డుల్లో ఇప్పటి వరకు 2361 వీధి కుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వానాకాలం నుంచి డిసెంబరు వరకు వీటి సంతతి అధికంగా ఉత్పత్తి అవుతుంది. గర్భందాల్చిన కుక్కలు అధికంగా ఉంటాయి. కానీ ఆయా గృహాలు పరిధిలో సుమారు 4వేల 661 పెంపుడు కుక్కలు ఉండగా, అనధికారికంగా వీధి కుక్కలు మరో వెయ్యి నుంచి 1500 వరకు ఉంటాయని పట్టణ ప్రజలు అంటున్నారు. కుక్కల బెడత నియంత్రించాలని అనేక సార్లు వినతి పత్రాలను అందజేసినప్పటికి అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని పలు వార్డుల ప్రజలు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు గుర్తించి 2361 కుక్కలకు నల్లగొండలోని ఎనిమల్ కేర్ సెంటర్‌లో స్టిరిలైజేషన్(కుటుంబ నియంత్రణ), ఏంటి రాబిస్ ఇంజక్షన్‌ను వేయించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొంటున్నారు.

కుక్కల బెడదను నియంత్రించాలి



పట్టణంలోని సంతోష్‌నగర్‌లో విపరీతమైన కుక్కలు ఉన్నాయి. వాటిని అధికారులు నియంత్రించడంలో విఫలమవుతున్నారు. శనివారం రాత్రి సుమారు ఐదారుగురిని కరిచి గాయపరిచాయి. దీంతో కాలనీలో బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఈ విషయంపై స్పందించాలి.

– కందుకూరి వాణి, సంతోష్‌నగర్, మిర్యాలగూడ

చర్యలు తీసుకుంటున్నాం



కుక్కల నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటాం, ప్రస్తుతం కుక్కలు పట్టేవారితో సంప్రదించి చర్యలను చేపడతామం, ఈ విషయంపై మరో సారి కౌన్సిల్ సమావేశంలో చర్చించిన తరువాత కుక్కల నియంత్రణపై ప్రత్యేక దృష్టిని సారిస్తాం. ప్రస్తుతం 2361 కుక్కలను గుర్తించడం జరిగింది. కుక్కలు పట్టేంత వరకు కొంత వరకు కుక్కల విషయంలో చర్యలను చేపడతాం.

– మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ కమిషనర్

పద్మశాలీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



పద్మశాలి సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి ఆర్థికాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని కుండలబజార్‌లో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలో త్వరలో పద్మశాలీ సంఘం నూతన భవనానికి స్థలం కేటాయించడంతోపాటు మార్కండేయ స్వామి వారి ఆలయానికి స్థలం కేటాయించి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పద్మశాలీలందరికీ అందేలా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, రామాప్రసాద్, మిర్యాల కృష్ణయ్య, యత్రమాద రాములు, రాపోలు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చిలుకూరు సక్కుబాయి, సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు హన్మంతరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, చెరుపల్లి చంద్రమౌలి, చిలుకూరి బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మహిళకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేస్తున్న మహ్మద్ చావూస్

మిర్యాలగూడ టౌన్ : ముస్లిం మహిళలు ఆర్థికంగా ఎదగాలని నేతాజీ కూరగాయాల మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ చావూస్ అన్నారు. ఆదివారం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. గత రెండేళ్లుగా ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిధ రకాల కుట్టులను నేర్చుకుంటున్న వారు ఉపాధి పొందాలన్నారు. అదే విధంగా ఇలాంటి ఉచిత కుట్టు శిక్షణలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జానీ, ముస్లిం నాయకులు రియాజ్, మహమూద్, మస్తాన్ వలి ఉల్లా, సుంకు శ్రీనివాస్, బాసిద్, గోరే, చాదరిలతో పాటు పలువురు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలి



పాండురంగారెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

హాలియా : ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలిగి సన్మార్గంలో పయనించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం అనుముల మండలంలోని పంగవానికుంట గ్రామంలో నిర్వహించిన శ్రీ దత్తాత్రేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం బుసిరెడ్డి పాండురంగారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నాయకులు పమ్మి జనార్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆదాసు విక్రమ్, నెహ్రూ నాయక్, కృష్ణారావు, భజ్యానాయక్, మోతీలాల్ నాయక్, సుక్యానాయక్‌చ రవి నాయక్, బాబునాయక్, రాందాస్, రత్ననాయక్, బిచ్యా నాయక్, అంజినాయక్, రంగానాయక్, ముని నాయక్, సక్రు నాయక్, మురళి, బ్రహ్మం, గజ్జల నాగార్జున్‌రెడ్డి, ఇస్రం లింగ స్వామి, రమేష్ చారి, కుసిరెడ్డి సంతోష్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, మహిళలు, భక్తులు ఉన్నారు.

రైతాంగ సమస్యలపై రాజీలేని ఉద్యమం



భిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘాల నేతలు

మిర్యాలగూడ టౌన్ : రైతులు, పేదల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిన ఉద్యమ కెరటం నల్లమోట భిక్షం యాదవ్ అని సూర్యాపేట జిల్లా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం పచ్చారిగడ్డలో రైతు ఉద్యమనేత నల్లమోట్లు భిక్షం యాదవ్ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నల్లమెట్ల భిక్షం చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వెత్త డాక్టర్ జాడీ రాజు, ఎస్సీ ఉద్యోగుల పంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు చిలక రాజు శ్రీను, లింగయ్య, నరేందర్ ఉన్నారు.

రాగ్యానాయక్ సేవలు మరువలేనివి



మిర్యాలగూడ : రాగ్యానాయక్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నాయకులు



హాలియా : రాగ్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ : దళిత, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ చేసిన సేవలు మరులేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రాగ్యానాయక్ 23వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, సాగర్‌రోడ్డులోని విగ్రహానికి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలకు రాగ్యానాయక్ చేసిన సేవలు ఎనలేనివన్నారు. అనంతరం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భారతీరాగ్యానాయక్, స్కైలాబ్‌నాయక్, రామలింగయ్యయాదవ్, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో..

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే దివంగత ధీరావత్ రాగ్యానాయక్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్డులో ఆయన విగ్రహానికి బంజారా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చిట్టిబాబునాయక్ పూలమల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతినాయక్, కుర్ర కృష్ణకాంత్‌నాయక్, సైదులునాయక్, బాషానాయక్, బాలాజీనాయక్, వెంకన్న, బాబుసింగ్, సేవ్యానాయక్ పాల్గొన్నారు.

రాగ్యానాయక్ జీవితం ఆదర్శనీయం

హాలియా : మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ గొప్ప నాయకుడని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఆల్ ఇండియా బంజార సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భగవాన్‌నాయక్ అన్నారు. ఎస్టీ సెల్ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండునాయక్ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలో రాగ్యానాయక్ 23వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.



తిపురారంలో..

ఈ కార్యక్రమంలో ఆల్ నాయకులు బాస్కర్ నాయక్, గౌనీ రాజా రమేష్ యాదవ్, శ్రీనివాస్, సైదులు, సుధాకర్‌రెడ్డి, ముత్యాలు, శ్రీనివాస్, కృష్ణ, సుధాకర్, సక్రు నాయక్, రమణారెడ్డి, ప్రసాద్ నాయక్, చందునాయక్, మోతీలాల్ నాయక్, కృష్ణ నాయక్, నరేష్‌నాయక్, చైతన్య నాయక్ ఉన్నారు.

రాగ్యానాయక్‌కు నివాళి

త్రిపురారం : గిరిజన నేత దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రాగ్యానాయక్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య, రవి, వెంకట్ రెడ్డి, జానయ్య, రవి నాయక్, యాదగిరి, సైదులు, మహిళ అధ్యక్షురాలు పద్మ, రాము, బాలకృష్ణ, పాండు నాయకులు, పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలి



కార్మికులకు సభ్యత్వం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బషీర్

నాగార్జునసాగర్ : భవన నిర్మాణ కార్మికులకు ఏదైన ప్రమాదం జరిగితే ప్రస్తుతం ఇస్తున్న ఆరులక్షల ఎక్స్‌గ్రేషియాను రూ.10లక్షలకు పెంచాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె.బషీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నందికొండలోని పైలాన్‌కాలనీలో దొడ్డికొమురయ్య భవన నిర్మాణ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 60ఏళ్లు దాటిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డునుండి రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రతి కార్మికుడు వెల్ఫేర్ బోర్డులో పేరు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుజ్జల కొండలు,కార్యదర్శి అంజనేయులు, వెంకటేశ్వర్లు, గోవిందు, వెంకటేశ్వర్లు, హన్మంతు, ఆనంద్‌పాల్, రోషయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య కేర్ ఆస్పత్రిలో ఉచిత వైద్యశిబిరం

హాలియా : పట్టణంలోని ఆదిత్య కేర్ ఆస్పత్రిలో ఆదివారం హాలియా పట్టణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నులక రవీందర్‌రెడ్డి వైద్యశిబిరంలో పాల్గొన్న 200మంది రోగులకు షుగర్, బీపీ, కొలెస్ట్రాల్, ఈసీజీ, థైరాయిడ్, నరాల బలహీనత వంటి పరీక్షలను నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు చేయించుకునే స్థోమతలేని నిరుపేదలకు పలు రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిక్కల ధనుంజయ్‌రెడ్డి, చెన్ను వీరారెడ్డి, రాజిరెడ్డి, మధు, నగేష్ ఉన్నారు.



హాలియా : రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రవీందర్‌రెడ్డి

రజకులు ఐక్యంగా పోరాడాలి



సమావేశంలో పాల్గొన్న రజక సంఘం నాయకులు

చింతపల్లి : రజకులు తమ హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని రజక సంఘాల సమన్వాయ కమిటీ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో నిర్వహించిన రజక సంఘం ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజకీయ రిజర్వేషన్ల కోసం ఒకే కమిటీ కింద ప్రతి ఒక్క రజకుడు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. రజకులు రాజకీయపరంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లోని రజకులకు మోడరన్ దోపిగట్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం రజక పేట్రేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నిర్మించాలని ప్రభుత్వా డిమాండ్ వెనుకబడిన రజకుల అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో రజక సంఘం రాష్ట్ర నాయకులు బాలాపూర్ బాల్రాజ్, కోట్ల శ్రీనివాస్, బర్లపాటి జయరాం, దుబ్బాక రమేష్, కొలకలపల్లి రాధిక, దుర్గారాణి, కానుగుల అభి, రేవెల్లి నరేష్, భూషపాక యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వం

దేవరకొండ : పేద విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంకూరి శ్రీకాంత్ అన్నారు.ఆదివారం దేవరకొండలో నిర్వహించిన ఆ సంఘం శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం బాధకరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యలమల గోపిచంద్,సంజయ్, కృష్ణ, తులసీరాం, హేమసుందర్, సైదులు, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష నాయకులు

మిర్యాలగూడ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆదివారం దామరచర్ల మండల కేంద్రంలో సీపీఎం, సీపీఐ నాయకులు నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల మండల కార్యదర్శులు వినోద్‌నాయక్, లింగానాయక్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం మార్చడానికే అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడారన్నారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఖాజా మోహిద్దిన్, శాంతి, సుబాని, విజయ్, చంద్రకళ, పిచ్చయ్య, హనుమంతు పాల్గొన్నారు.

హిందూ సమాజం సంఘటితం కావాలి



మాట్లాడుతున్న ప్రముఖ్ పండరీనాథ్

మిర్యాలగూడ టౌన్ : హిందూ సమాజం ఒక్కటిగా సంఘటితం కావాలని భాగ్యనగర్ క్షేత్ర సత్సంగ్ ప్రముఖ శాలివాహన పండరీనాథ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్పీఆర్ స్కూల్‌లో నిర్వహించిన విశ్వ హిందూ పరిషత్ జిల్లా స్థాయి రెండు రోజుల శిక్షణ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రైస్తవ మతం మాఫియా అమాయకమైన హిందువులకు మాయ మాటలు చెప్పి మతం మార్చుతున్నారన్నారు. హిందూవులు ఏకమై దేశ ద్రోహులు, ఉగ్రవాదులను తరమికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ, సూర్యాపేట విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, ఉపేందర్, నల్లగొండ జిల్లా కార్యదర్శి గంజి సుధాకర్, మాతృశక్తి విభాగ్ సంయోజక్ సత్యావతి, జిల్లా సహాయ కార్యదర్శి సంపత్‌వర్మ, జిల్లా సంఘటన మంత్రి వంశీ, బెల్లంకొండ యాదగిరి, కోటగిరి సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, నీలిమారెడ్డి, రాంకుమార్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

జమిలి పేరుతో కేంద్రం కుట్ర చేస్తోంది

- సీపీఎం జిల్లా కార్యదర్శి వీరారెడ్డి




మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

హాలియా: జమిలి ఎన్నికల పేరుతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించేందుకు కుట్ర చేస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో జరిగిన అనుముల సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖమంత్రి అమిషాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. అటవీ హక్కు పత్రాలు కలిగిన రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించాలని, హాలియాలో 48 సర్వే నంబర్‌లో ఉన్న పేదలకు ఇళ్లపట్టాలు అందించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కుసిరెడ్డి నాగిరెడ్డి, మండల కార్యదర్శి అవుతా సైదులు, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రేవెల్లి వెంకటేశ్వర్లు, పాదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, కొరె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు

పెద్దవూర : దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలని సామాజికవేత్త శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని నీమానాయక్‌తండా దేవాలయానికి ధర్మ రక్షా ఫౌండేషన్ ఫౌండర్, అధ్యక్షుడు అనుముల నవీన్‌కుమార్ దూప, దీప నైవేద్యాలలకు సంబందించిన సామగ్రిని అందజేసి మాట్లాడారు. ఈ ఈ కార్యక్రమంలో ధర్మరక్ష ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పాల్తీ శంకర్‌నాయక్, సభ్యులు చిట్టిమళ్ల సరేష్, పూజారి తరుణ్‌తేజ్, సీతారాం నాయక్, మోతీరాం, లక్ష్మానాయక్, స్వామి, శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

పెదగట్టు జాతరకు నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్

వేములపల్లి(మాడుగులపల్లి) : సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతరకు ప్రభుత్వం రూ.100 కోట్ల నిధులు కేటాయించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఊరిబండి సైదులు, తగుళ్ల వెంకన్న, కొమ్ము నాగయ్య, నాగరాజు, శివయాదవ్, అశోక్, వెంకన్న, లింగయ్య, కొండయ్య, వెంకన్న, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001–2002 బ్యాచ్ 10 తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.